ఖమ్మం ఏఎంసీకి కొత్త పత్తి పంట

కొనుగోళ్లు ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ సెక్రటరీ, వ్యాపారులు

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 18: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం కొత్త పత్తి పంట వచ్చింది. వివిధ ప్రాంతాలకు చెందిన 20 మంది రైతులు 126 బస్తాల పంటను పత్తి మార్కెట్‌కు తీసుకొచ్చారు. ఉదయం ఆన్‌లైన్ బిడ్డింగ్ అనంతరం కొత్త పంటకు క్వింటాకు రూ.7,722 ధర పలికింది. నూతన పంట వద్ద వ్యాపారులతో కలిసి మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేసి క్రయవిక్రయాలను ప్రారంభించారు. పత్తి ఖరీదుదారులు, దిగుమతిశాఖ సభ్యులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నివాళి అర్పిస్తున్న లింగాల కమల్‌రాజు

చింతకాని, సెప్టెంబర్ 18: మండల పరిధిలోని నాగులవంచ రైల్వేకాలనీ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు లేతాకుల నాగేశ్వరరావు తండ్రి బసవయ్య(59) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు బుధవారం గ్రామానికి వచ్చి బసవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, వెంకటలచ్చయ్య, పరిటాల యలమంద, కొల్లి బాబు, అంబటి వెంకటి, సిలివేరు సైదులు, పాము యేసు, మరియమ్మ, కోపూరి నవీన్ ఉన్నారు.

ఎఫ్ఎల్ఎన్, ఉన్నతిపై పట్టు సాధించాలి

విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తున్న ఏఎంవో

చింతకాని, సెప్టెంబర్ 18 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పాఠశాల స్థాయిలో ప్రవేశపెట్టిన మౌళిక భాషా గణిత సామర్థ్యాలు(ఎఫ్ఎల్ఎన్), ఉన్నతి తదితర విద్యాబోధనలపై ఉపాధ్యాయులు పట్టు సాధించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి రవికుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లచ్చగూడెం ప్రాథమిక, ఉన్నత, కేజీబీవీ పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థుల హాజరుశాతం పెంపొందేలా, చిన్నారులు ఆంగ్లంపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. హెచ్ఎం హుస్సేన్, కాంతాకుమారి, ఉపాధ్యాయులు, సీఆర్పీ తిరపయ్య, పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి
ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్‌బాబు

భోజనం చేస్తున్న ఈడీ నవీన్‌బాబు

చింతకాని, సెప్టెంబర్ 18 : పదిలో మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులంతా సమష్టిగా కృషి చేయాలని, విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం అందించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్‌బాబు, జడ్పీ సీఈవో దీక్షా రైనా అన్నారు. బుధవారం చింతకాని మండల పరిధిలోని చింతకాని, కొదుమూరు ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. సన్నబియ్యంతో భోజనం, వారానికి మూడు గుడ్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు ప్రభుత్వం ద్వారా అందుతున్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డీఐఈవో

అధ్యాపకులకు సూచనలు చేస్తున్న డీఐఈవో

కారేపల్లి, సెప్టెంబర్ 18: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యూత్ టూరిజమ్ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి రవి బాబు సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో రికార్డులు, ల్యాబ్‌లు, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐఈవో రవిబాబు విద్యా సంబంధిత అంశాలపై అధ్యాపకులతో సమీక్షించారు. తరగతి గదుల మరమ్మతుల విషయమై ప్రిన్సిపాల్ విజయకుమారి డీఐఈవో దృష్టికి తీసుకువచ్చారు. గదుల మరమ్మతులకు శాఖాపరంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

అధికారులతో సమీక్ష సమావేశం

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 18: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో మండల ప్రత్యేక అధికారి టీ.సునీల్‌రెడ్డి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులకు సంబంధించి అన్నిశాఖల నివేదికలపై చర్చించారు. సమావేశంలో ఎంపీడీవో సీహెచ్ నాగేశ్వరరావు, వివిధశాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K.
9160900024 / 9640400073.
NT-331771-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన
ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని బాదావత్ విజయకుమారి, W/o : రాందాస్, వయస్సు : 40 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం : లక్ష్మాతండా గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, హనుమతండా గ్రామ పంచాయితీ, కల్లూరు రెవిన్యూ గ్రామ శివారు లక్ష్మాతండా గ్రామంలో సర్వే నెం. 593/2 మింజుమల విస్తీర్ణం. 242-00 చ॥గ॥లకు సమానమగు 203.28 చ॥మీ॥ నివేశన స్థలము మరియు సదరు స్థలములో (పాత ఇ.నెం. 10-44) న్యూ ఇంటి నెం. 3-44 (Asst No. 203) ఇంటి నెంబరు గల ఆర్.సి.సి. బిల్డింగ్ వైశాల్యం. 1056-00 చ॥అ॥లు మరియు ఇందు గల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా డాక్యుమెంట్ నెం. 842/2024 గల స్థిరాస్తికి హద్దులు : తూర్పు: గ్రామ పంచాయితీ రోడ్డు, పడమర : పూరా వెంకటేశ్వరరావు గారి స్థలము, ఉత్తరం : గుగులోతు పెంటయ్య గారి స్థలము, దక్షిణం : కట్టా అర్జున్ కోటేశ్వరరావు గారి ఇల్లు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

చిన్నారుల 'సహాయ' స్ఫూర్తి ప్రశంసనీయం: కలెక్టర్

విరాళాల చెక్కు అందుకుంటున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

మామిళ్లగూడెం/ కొణిజర్ల, సెప్టెంబర్ 18: ఖమ్మం వరద బాధితుల కోసం చిన్నారులు చూపించిన సహాయ స్ఫూర్తి ప్రశంసనీయమైనదని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. వరద బాధితుల సహాయార్థం 'నా ఖమ్మం కోసం నేను..' అనే కలెక్టర్ పిలుపులో భాగంగా కొణిజర్లకు చెందిన సమతా సూపర్ జేమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రూ.35 వేల విరాళాన్ని సేకరించారు. ఆ చెక్కును కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల స్ఫూర్తిని కలెక్టర్ అభినందించారు. హెచ్ఎం ఉమాశంకర్ పాల్గొన్నారు.

ఉషు క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 18: ఖమ్మం పటేల్ స్టేడియానికి చెందిన పొడకంటి పవిత్రాచారి, పొడకంటి సత్యజిత్‌చారి అనే ఇద్దరు క్రీడాకారులు జాతీయస్థాయి ఉషు పోటీలకు ఎంపికయ్యారు. దీంతో వీరిని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ నెల 21 నుంచి 26 వరకు ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరగనున్న 33వ సీనియర్ (పురుషులు, మహిళలు) ఉషు జాతీయ పోటీలకు వీరు ఎంపికైన విషయాన్ని ఉషు జిల్లా కోచ్ పరిపూర్ణాచారి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వీరిని ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సునీల్‌రెడ్డి, వాలీబాల్ కోచ్ అక్బర్‌అలీ, అథ్లెటిక్స్ కోచ్ గౌస్ కూడా క్రీడాకారులను అభినందించారు.

ఖమ్మం వరద బాధితులకు వితరణ

ఖమ్మం రూరల్ : ఆర్థికసాయం అందజేస్తున్న సేవాసమితి సభ్యులు

బాధితులకు వితరణ అందిస్తున్న సత్తుపల్లి డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు

సత్తుపల్లి, సెప్టెంబర్ 18 : ఖమ్మంలో ఇటీవల సంభవించిన వరదల నుంచి బాధితులను ఆదుకునేందుకు మన ఖమ్మం –మన పిలుపు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తుంబూరు కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం రూ.62 వేల నగదును ఎమ్మెల్యే మట్టా రాగమయికి అందజేశారు. సత్తుపల్లి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాగమయికి రూ.55 వేలను అందజేశారు. వైద్యులు శివకృష్ణ, కిరణ్, స్రవంతి పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 18 : మండలంలోని రాకాశితండా వరద బాధితులకు బుధవారం రాయల రవన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ గుర్రం అచ్చయ్య, సెక్రటరీ పుసులూరి నరేందర్, ఆళ్ల రామారావు, నాగేశ్వరరావు, రేపాకుల శివలింగం, తిమ్మిడి హనుమంతరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేంసూరు, సెప్టెంబర్18 : మండలంలోని అడసర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మన ఖమ్మం – మన పిలుపు మేరకు వరద బాధితుల సహాయార్థం 13.50 క్వింటాళ్ల బియ్యం, 150 కిలోల నూనె ప్యాకెట్లు, 40 కిలోల కందిపప్పు, 60 చీరెలు, వంట సామగ్రిని బుధవారం అందించారు.

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 18 : మండలంలోని మున్నేరు వరద బాధిత 60 వైష్ణవ కుటుంబాలకు శ్రీ వెంకటేశ్వర చాత్తద శ్రీ వైష్ణవ సేవాసమితి ఆర్థికసాయం అందజేసింది. బుధవారం హైదరాబాద్‌కు చెందిన సభ్యులు మండలంలోని పలు ముంపు కాలనీలను పరిశీలించారు. అనంతరం శ్రీ వైష్ణవ సేవాసమితికి చెందిన 60 కుటుంబాలతో వారు సమావేశమయ్యారు. 25మంది రిటైర్డు ఉద్యోగులతో సేవాసమితి ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు బోదనం పరాంకుశం తెలిపారు. తిరునగిరి నర్సింహం, దాశరథి వెంకటరమణ, తాళ్లూరి పద్మజ పాల్గొన్నారు.

కొణిజర్ల, సెప్టెంబర్ 18: వరదలతో అతలాకుతలమైన ఖమ్మం ప్రజలకు ఖమ్మంలోని గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ వారు అండగా నిలిచారు. ఈ నెల 1 నుంచి 18వ తేదీ వరకు 3 వేల మందికి దుస్తులు పంపిణీ చేశారు. ఖమ్మం రూరల్ ఎంఈవో శ్యాంసన్ చేతులమీదుగా పంపిణీ చేశారు.

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 18 : వరదలకు నష్టపోయిన విద్యార్థులకు పలు స్వచ్ఛంద సంస్థలు బుధవారం సాయం అందించాయి. మండలంలో పర్యటించిన స్వచ్ఛంద సంస్థల బాధ్యులు తమవంతుగా విద్యార్థులు, పాఠశాలలకు వితరణ చేశారు. జలగంనగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు గ్లోరియస్ కింగ్ మినిస్ట్రీస్ నిర్వాహకులు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఎంఈవో శ్రీనివాసరావు, హెచ్ఎం శ్యాంసన్ పాల్గొన్నారు. తీర్థాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ నిర్వాహకులు దుస్తులు, నోట్ పుస్తకాలు అందజేశారు. రాజశేఖర్, జాకబ్, పుల్లారావు, సతీష్, రాంబాయి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత

వైరాటౌన్, సెప్టెంబర్18: వైరా నియోజకవర్గ కేంద్రంలో వాసవి యూత్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం నిమజ్జన శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. మహిళలు కోలాట దళం, డోలు డప్పు వాయిద్యాలతో గణపతి విగ్రహం శోభయాత్ర సాగింది. శోభయాత్ర అనంతరం సోమవరం నల్లచెరువులో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

ఆలయాల్లో అన్నదానం

మధిర, సెప్టెంబర్ 18 : మధిర పట్టణంలోని కోదండ రామాలయం వద్ద కొఠారి రాఘవరావు ఆధ్వర్యంలో, మధిర మెయిన్‌రోడ్డులోని వినాయకుడి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను బుధవారం మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లతజయాకర్ ప్రారంభించారు. ముందుగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జమలాపురంలో సామూహిక అన్నప్రాసన

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 18 : మండల పరిధి జమలాపురం ఎస్సీకాలనీలోని అంగన్‌వాడి–1 కేంద్రంలో ఐసీడీఎస్ ఏసీడీపీవో కృష్ణశ్రీ, ఎర్రుపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ సునీత ఆధ్వర్యంలో బుధవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారం తీసుకోవాలన్నారు.

సమీకృత మార్కెట్‌లో 'స్వచ్ఛతా హీ సేవా'

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 18: ఖమ్మంలోని సమీకృత మార్కెట్లలో అధికారులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్, ఎస్టేట్ అధికారి శ్వేత సహా మార్కెట్ కమిటీ సభ్యులు కలిసి చెత్తను శుభ్రం చేశారు. అదేవిధంగా ఖమ్మం శాంతినగర్ పాఠశాలలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానంపై అక్కడి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ముదిగొండ, సెప్టెంబర్ 18: మండల కేంద్రం ముదిగొండలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు, ప్రజల ఆరోగ్య పరిస్థితి, బడిపిల్లల హాజరుశాతం తదితర అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో చేపడుతున్న పనులపై అధికారుల వద్ద సమాచారం ఉండాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి, సెప్టెంబర్ 18: సత్తుపల్లిలో రెండు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల నిమిత్తం గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సత్తుపల్లిలోని లలితకుమారిరోడ్డులో సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ పట్టణ ఏఈ శరత్ తెలిపారు.

సత్తుపల్లి(కల్లూరు), సెప్టెంబర్ 18: కల్లూరు మండలంలోని చెన్నూరు 11కేవీ ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా చెన్నూరు, రావికంపాడు, లింగాల, ఎర్రబోయినపల్లి, పెద్దకోరుకొండి గ్రామాల్లో ఉదయం 8 నుంచి 12గంటల వరకు వ్యవసాయానికి విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పెద్దకోరుకొండి ఏఈ తెలిపారు.

వేంసూరు, సెప్టెంబర్ 18 : మండలంలోని రాయుడుపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో కుంచపర్తి ఫీడర్‌లో గల గ్రామాలకు గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 18: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష కోసం దరఖాస్తుల సమర్పణకు ఫీజు చెల్లింపు గడువును పొడిగించినట్లు డీఈవో సోమశేఖరశర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు నవంబర్ 24న జరిగే పరీక్షకు హాజరయ్యేందుకు ఈ నెల 25లోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకొని పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

బోనకల్లు, సెప్టెంబర్ 18 : మండల పరిధిలోని ఆళ్లపాడు హైస్కూల్‌లో క్రీడాకారులకు గ్రామానికి చెందిన బుంగ పాపారాజు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.10 వేలు, మేడి ఆదాం వారి కుటుంబ సభ్యులు రూ.5 వేలతో కొనుగోలు చేసిన క్రీడాదుస్తులను బుధవారం అందించారు. ఈ సందర్భంగా దాతలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బుంగ రాములు, నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఓటర్ల జాబితా సమావేశాలు

కూసుమంచి/ పెనుబల్లి, సెప్టెంబర్ 18 : పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా విషయంలో ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితాలను గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేశామని, గురువారం అన్ని పంచాయతీల్లో సమావేశం ఉంటుందని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితాపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. పెనుబల్లి ఎంపీడీవో కార్యాలయంలో సైతం రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అన్నపూర్ణ తెలిపారు.

ముగ్గురిపై కేసు నమోదు

చింతకాని, సెప్టెంబర్ 18: మండల పరిధిలోని పాతర్లపాడులో ఈ నెల 16న వినాయక నిమజ్జన సమయంలో ముగ్గురు వ్యక్తులు తన ఇంటిపైకి వచ్చి అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరించారని గ్రామానికి చెందిన కంచుమర్తి సీతారావమ్మ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి డీ ఉపేందర్, సాయి, పుల్లయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

వందనంలో ఇరువర్గాల ఘర్షణ

చింతకాని, సెప్టెంబర్ 18: మండల పరిధి వందనం గ్రామంలో బుధవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం సాయంత్రం వినాయక నిమజ్జనం జరుగుతున్న సమయంలో రెండు విగ్రహాలకు సంబంధించిన భక్తుల మధ్య తోపులాట జరిగింది. ఎస్సై షేక్ నాగుల్‌మీరా ఆ గ్రామానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు.

'పెట్రోల్ బంక్ డీలర్‌ను ఆదుకోవాలి'

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 18: ఇటీవలి భారీ వర్షాలకు పాలేరు అలుగు వరదలో పూర్తిగా ధ్వంసమైన నాయకన్‌గూడెం ఎన్ఎస్ఎల్‌వీ పెట్రోల్ బంక్ డీలర్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను బుధవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ.. డీలర్‌కు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అసోసియేషన్ బాధ్యులు ఈశ్వరప్రగడ రంగనాథ్, కూరపాటి మంజుల, శ్రీనివాస రవికుమార్, జనార్దన్‌రావు, ఉదయ్‌ప్రతాప్, వెగ్గలం శ్రీనివాస్, నగేశ్, దిలీప్‌రెడ్డి నాగబత్తిని రవి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ వాహనం పట్టివేత

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 18 : మండల పరిధిలోని గుర్తుతెలియని ట్యాంకర్ నుంచి పల్లీనూనె అమ్ముతున్న వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. కండ్రిక, బంజరగ్రామాల మధ్యలో ఆయిల్‌ట్యాంకర్‌ను పెట్టి ముగ్గురు వ్యక్తులు ట్యాంకర్‌లో ఉన్న ఆయిల్‌ను తక్కువ ధరకు అమ్ముతుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. నందిగామకు చెందిన చల్లా పార్థసారథికి సంబంధించిన శ్రీవేంకటేశ్వర ఆయిల్ ట్రేడర్స్ ట్యాంకర్‌ను దొంగతనంగా తెచ్చి అమ్ముతున్నారు. పోలీసులు గుర్తించి ఓనర్‌కు సమాచారం ఇచ్చారు. సదరు వాహనాన్ని స్వాధీనం చేసుకొని నందిగామలో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంజేపీటీబీ విద్యార్థులు

బోనకల్లు, సెప్టెంబర్ 18 : ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బోనకల్లు ఎంజేపీటీబీ జూనియర్ కళాశాల క్రీడాకారులు అత్యుత్తమమైన ప్రతిభ కనబరిచారు. షాట్‌పుట్‌లో జి.ప్రవీణ్, హైజంప్‌లో మధువర్మ ఈ నెల 19, 20న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. పీఈటీ వెంకట్రావు, అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపాల్ సుష్మ అభినందించారు.

23 వరకు గడువు

కూసుమంచి, సెప్టెంబర్ 18: జవహర్ నవోదయ విద్యాలయంలో 2023–24 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఈ నెల 23 వరకు గడువు ఉందని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల వితరణ

మధిరరూరల్, సెప్టెంబర్ 18 : మండల పరిధిలోని మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామపెద్దలు సూరంశెట్టి కిషోర్ వారి అమ్మ ఉషారాణి జ్ఞాపకార్థం బుధవారం క్రీడా దుస్తులను అందించారు. హెచ్ఎం పీ.భీమరాజు, ఉపాధ్యాయులు సాబిరాబేగం, చంద్రశేఖర్‌రావు, కోటారెడ్డి, నాగుర్‌సాహేబ్, పాఠశాల హెచ్ఎం శిరీష పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల తనిఖీ

విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్

కొణిజర్ల, సెప్టెంబర్18: మండల పరిధిలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ కే.నాగార్జునరావు బుధవారం సందర్శించారు. విద్యార్థుల యోగక్షేమాలు, డైట్ మెనూ వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు పలు సూచనలు, సలహాలు అందించారు. కళాశాలలో పలు అంశాలపై, విద్యార్థినుల పట్ల అధ్యాపక బృందానికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్‌సీవో కే.నాగార్జునరావు, ఏవో కే.చంద్రయ్య, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.నవ్య తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ సర్వేను పరిశీలించిన ఏడీఏ

రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న వ్యవసాయాధికారులు

బోనకల్లు, సెప్టెంబర్ 18 : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, రాపల్లె గ్రామాల్లో రేషన్‌కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల గుర్తింపు కార్యక్రమం చేపట్టారు. మండల వ్యవసాయాధికారి కొండూరి విజయభాస్కర్ రెడ్డి రేషన్‌కార్డు లేని రైతులు ఆయా గ్రామాల్లో ధ్రువీకరణపత్రంతో పాటు, కుటుంబసభ్యుల ఆధారకార్డు జిరాక్స్‌లు, లోన్‌అకౌంట్ జిరాక్స్‌లు, పట్టాదారు పాస్‌పుస్తకం నక్కళ్లు వంటి వివరాలు పరిశీలించారు. ఈ సర్వే కార్యక్రమాన్ని మధిర ఏడీఏ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ